# నీలం గళ్ళ దుప్పటి

నన్ను చూస్తూనే చిరునవ్వుతో విష్ చేశాడు అయ్యారు. నేను ఎప్పుడు ఆ టౌను కెళ్ళినా ఆ హోల్లోనే బస చేస్తాను. గదులు నీట్ గా ఉంటాయి. సప్లయి బాగుంటుంది. అయ్యారు రిజర్వ్ గా వుంటాడు. ఆడవాళ్ళకి అ హోటల్ గదుల్లో ప్రవేశముండదు. అదీ ఆ హోటలుకున్న ప్రత్యేకత.

అయ్యారు నాకు పరిచయస్తుడే ఫర్వాలేదు అనుకొని, ఓసారి మా ఆవిణ్ణి తీసుకుని వచ్చాను. నా పక్కనున్న మా ఆవిణ్ణి చూసి, "మీకు తెలియదా సార్!" అని మరో హోటల్ అడ్రస్ చెప్పి. "బాగుంటుంది" కావాలంటే నేను మేనేజర్ కి ఫోన్ చేసి చెబుతాను వెళ్ళండి" అని లౌక్యంగా. ఉద్వాసన చెప్పాడు.

బోయ్‌ని పిలిచి తాళంచెవులిస్తూ, రూం నెంబరుచెప్పి, "అయ్యగారికేం కావాలో చూడు" అన్నాడు.

బోయ్ కొత్త కుర్రాడు, పచ్చగా, అందంగా, బాగా బ్రతికిన కుటుంబంలోని అబ్బాయిలా కనిపించాడు. ఇదివరకు అయితే సత్యం అనే వాడుండేవాడు. నల్లగా మోటుగా నవ్వుతూ, నేను అడిగినా అగకపోయినా ఆ వూర్లో రిలీజైన కొత్త సినిమాల గురించి, తన ఉద్యోగం గురించి గలగల మాట్లాడేవాడు. ఈ అబ్బాయి కాస్త రిజర్వుడుగా కనిపించాడు.

రూమ్ తలుపు తెరిచి లైట్ స్విచ్, ఫ్యాన్ స్విచ్ వేసి పక్కమీద దుప్పటి మార్చి, దిండు కవరు మారుస్తూ, "కాఫీ సిగరెటు ఏమన్నా తెమ్మన్నారా సార్!" అని అడిగాడు వినయంగా.

"నీ పేరు? నువ్వు కొత్తగాచేరావా పనిలో" అడిగాడు అతని ప్రశ్నను ప్రక్కకు నెట్టివేస్తూ.

"అవునండి" పొడిగా జవాబిచ్చాడు.

"ఇదివరకు సత్యం అనేవాడు డేవాడు" అన్నాను స్వగతంలా.

అతను మాట్లాడలేదు.

రెండు నిమిషాల తర్వాత "మీాకేమన్నా కావాలంటే" అని నావైపు చూశాడు.

"ఆ పిలుస్తాలే" అనేశాను అతని మాట మధ్యలో.

వెళ్ళిపోయాడు బయటికి.

కుర్రాడు బాగున్నాడు ఎర్రగా, 'అరె పేరేమిటో చెప్పనేలేదు' అనుకున్నాను. మళ్ళీ అడగొచ్చులే అనుకొని, బట్టలు మార్చుకొని, కాలకృత్యాలు తీర్చుకొని, స్నానంచేసి, ఆఫీసుకి వెళ్ళటానికి తయారయి, డ్రస్సింగ్ టేబిల్ దిగువున అమర్చిన బటన్ నొక్కాను.

రెండు నిమిషాలు గడిచాక తలుపుమీద టకటక శబ్దం తలుపు తెరుచుకున్నాక అనుకున్నాను గడియపెట్టడం మరిచి పోయానని.

"ఆఁ రావోయ్," అన్నాను.

అతను లోపలికివస్తూ, "ఏం కావాలి సార్" అడిగాడు.

"ఒక కాఫీ, ఒక ప్లేటు ఇడ్లీ పట్రా" అన్నాను.

ఐదారు నిమిషాల్లో తెచ్చాడు. అతను బయటికి వెళ్ళ బోతుంటే జేబులో డబ్బులుతీసి, సిగరెట్టుపెట్టె తెమ్మని చెప్పాను పిల్చి. అతను సిగరెట్టుపెట్టె తేవడం కొద్దిగా ఆల స్యంచేశాడు.

"ఏమిటి ఇంతసేపు చేశావ్?" వాచ్ చూసుకుంటూ కొంచెం విసుగ్గానే అడిగాను.

"మన హోటల్ముందు కొట్టు బంద్ సార్! అందుకే రోడ్ చివరకు వెళ్ళాను" అన్నాడా అబ్బాయి, తలవంచి నిల్చొని.

అతని వయసు పందొమ్మిదీ ఇరవై మధ్య వుంటుంది. అతనివైపే చూస్తున్నాను. అబ్బాయి ముద్దుగా అందంగా వున్నాడు. అత నా ఉద్యోగం చెయ్యడానికి తగడనిపిస్తోంది.

"నీ పేరు?" అడిగాను.

"మధుబాబు అని పిలుస్తారండి" అన్నాడు.

"ఎంతవరకు చదివావు?" నా రెండో ప్రశ్న.

చదివా నన్నట్లు తలూపాడు.

"ఏం చదివావు?"

"ఇంటర్ మీడియట్ ప్యాసయ్యానండి" అతని జవాబు.

"పైకి చదవలేదూ! ఈ ఉద్యోగంలో ఎందుకు జాయిన్ అయ్యావు?" అతని జవాబుకోసం చెవులు రిక్కించాను.

అదోలా నవ్వి, "పై చదువులు చదివే అదృష్టం నాకు లేదు. ఈ నిర్బంధ రిటైర్మెంటు స్కీంలో మా నాన్నగార్ని రిటైర్ చేశారు. ఏం చెయ్యాలి" ఇల్లు గడవదు. ఉద్యోగంలో చేరాను" అన్నాడు.

"అయ్యారు జీత మెంతిస్తారు?" అడిగాను.

చెప్పాడు.

"ప్చ్" పాపం సానుభూతి వ్యక్తం చేశాను.

తర్వాత నేను ప్రశ్నించకుండానే

రాలు చెప్పాడు, ఆరోగ్యం చెడి మంచాన ఉన్న తల్లి, ఇద్దరు చెల్లెళ్లు, ఉద్యోగం పోయినదగ్గరనుంచీ ఇంటిసంగతి పట్టని తండ్రి.

నేను హోటల్లో వున్న రెండురోజులు, సత్యంలా బోరు కొట్టకుండా చాల నమ్రతగా తన ఉద్యోగ ధర్మం నిర్వర్తించాడు, మధుబాబు అనుకున్నాను.

నేను వెళ్ళటానికి సంచీ పట్టుకున్నాను. మధుబాబు వచ్చాడు, "వెళ్ళిపోతున్నారా సార్!" అని అడిగాడు.

"అవునన్నాను."

"మీరే డిపార్టుమెంటులో పనిచేస్తున్నారు సార్!" అడిగాడు.

చెప్పాను.

"నా కేదన్నా ఉద్యోగం ఇప్పించగలరా సార్!" అడిగాడు.

...తని కళ్ళు దీనంగా వున్నాయి.

... వారం రోజుల్లోవస్తాను. చెబుతాను" అన్నాను.

...వతలివరకు నా బేగ్ పట్టుకొని నా వెనుక ...ు.

* *

...ో సన్నగా గొణుగుతూ విసుక్కుం...ి పట్టించుకోరు. తన ఉద్యోగం,

తన క్యాంపులూ, అదే లోకం. డబ్బు తెచ్చి ఇంట్లో పారె య్యగానే సరా! బాధ్యత తీరిపోయినట్లేనా? అని.

"ఏమిటయ్యిందిప్పుడు?" ఆమె ధోరణి వినలేక విసుగ్గా నేను అడిగాను.

"ఎన్నిసార్లు చెప్పాలండీ! పట్నం వెళ్తుంటారు మంచివి రెండు దుప్పట్లు తెమ్మని, ఈ ఊరు కొట్లల్లో బాగుండవు. పైగా ధర తక్కువ" అంది.

"సర్లే, ఈసారి తెస్తాను" అన్నాను.

నిజానికి అదికాదు, ఇంకేదో చెబుతుంది. ఆమెకు నాతో మాట్లాడటానికి వీలు చిక్కదు. పిల్లలు ఇంట్లో తిరుగు తూవుంటే డబ్బు విషయం ఇంకా ఏమన్నా మాట్లాడటం ఆమెకు ఇష్టం ఉండదు. ఒక్కోసారి ఆమె వంట ఇంటిపనులు తెమల్చుకుని, వచ్చేసరికి రాత్రి నేను నిద్రపోతాను. నన్ను లేపి చెపితే నా మూడ్ సరిగ్గా ఉండదని, అప్పుడు చెప్పదు. నేను ఇంట్లో వుండేది నెలకు పది రోజులు. ఆ పది రోజులూ ఆఫీసు వుండనే ఉంటుంది.

రెండు నిముషాలు ఏదో ఆ పనీ, ఈ పని చేస్తున్నట్లు నటించి,

"మా అమ్మ ఉత్తరం వ్రాసింది" అంది.

"ఏమిటి విశేషాలు? అంతా క్షేమమేనా" అనా

"మా శంకరుగాడికి ఏదన్నా ఉద్యోగం చూడమని మీకు చెప్పమని వ్రాసింది" అని నా ముఖంలోకి చూసింది మా ఆవిడ.

"హాయిగా వ్యవసాయం చేసుకోమను. భూము లున్నాయికదా! పండించుకుంటే దర్జాగా బ్రతగ్గలరు వాళ్ళు. ఉన్నవాడు, లేనివాడు ఉద్యోగానికి ఎగబడితే ఇంక యీ దేశంలో నిరుద్యోగ పరిష్కారం కాదు" అన్నాను.

"మా తమ్ముడొక్కడు మానేసినంత మాత్రాన పరిష్కారమైపోదులెండి నిరుద్యోగ సమస్య! వ్యవసాయం చేయించలేకనే కదా, ఉద్యోగాని కెగబడత! వాడికి మాత్రం మీలా ఉద్యోగం చేస్తూ దర్జాగా బ్రతకాలని ఉండదూ! అని ముఖం ముడుచుకుంది.

ఇంట్లో ఉన్న రెండు మూడు రోజులు, ఆమెతో అనవసరంగా తగవు తెచ్చుకొని మనస్సు పాడుచేసుకోవటం అవివేకమనిపించింది.

"ఐతే వ్రాయి. అప్లికేషను పంపించమని" ఏదో సలహా [illegible]ను.

[illegible] నచ్చకపోతే అలాగే ప్రయత్నిద్దాం"

[illegible]యండీ అమ్మ సంతోషిస్తుంది" అందామె.

[illegible] [illegible]వ్వ వ్రాయి" అన్నాను.

రెండు రోజుల్లో మా ఆఫీసులో గుమస్తా పోస్టులకు ఇంటర్వ్యూలున్నాయి. మధుబాబుకే వేయించాలని అనుకుంటున్నాను. మా బావమరిదీ అదే క్వాలిఫికేషన్ అయినా అతని కేదో పెద్ద ఆఫీసరు ఉద్యోగం చెయ్యాలనుకుంటుంది! మా అత్తగారు.

ఆ రాత్రి మా ఆవిడకి మధుబాబు విషయం చెప్పి, "చూడు, పాపం అలాటివాళ్ళు ఎంతోమంది ఉన్నారు మనదేశంలో" అన్నాను.

"అతని తండ్రికి ఎందుకు ఉద్యోగం తీసేశారు?" అడిగిందామె.

"వ్యక్తిగత ద్వేషాలంటాడు మధుబాబు" అన్నాను.

"సర్లెండి. ఈ సారి మొదట తమ్ముడికి వేయించండి లేకపోతే అమ్మ మనసు కష్టపెట్టుకుంటుంది. తర్వాత మీ మధుబాబుకే చూద్దురుగాని" అంది.

నవ్వుకున్నాను. మధుబాబు విషయం విని జాలిపడింది కాని, స్వార్థత్యాగం చెయ్యలేక పోయింది అని.

* * *

నవ్వుతూ నాకు నమస్కరించి నా చేతిలో బేగ్ అందుకున్నాడు మధుబాబు. రూమ్‌లోకి వెళ్ళాక వేడినీళ్ళు తెస్తాను స్నానం చెయ్యండి సార్! అన్నాడు జిడ్డుముఖం నేను, చిరాగ్గా వుండటం గమనించాడు కాబోలు.

"ముందు స్ట్రాంగు కాఫీ పట్రా!" అన్నాను.

ఐదు నిముషాల్లో కాఫీగ్లాసుతో ప్రత్యక్షమయ్యాడు మధుబాబు.

"రాత్రి మీల్స్ తీసుకుంటారా? చపాతీలా?" అడిగాడు మధు.

సాధారణంగా నేను ఆ హోటల్లో వున్నప్పుడు రాత్రి పూట చపాతీలే తీసుకుంటాను. అయ్యరు తమ ఇంట్లో చేయించిన చపాతీలు ప్రత్యేకంగా నాకు పంపిస్తాడు ఆ హోటలు పక్కదే అయ్యరు మేడ.

అయ్యరు ఇంటిలో తయారుచేసిన చపాతీలు, కూర చాల రుచిగా వుంటాయి. అయ్యరు నా కోసం స్పెషల్‌గా అలా చేయిస్తాడు, లేక వాళ్ళింటిలో అలా చేసుకుంటారో నాకు తెలియదు.

"మేనేజరుగారికి చెప్పు. మూర్తిగారు చపాతీ పంపిచమన్నారు" అని చెప్పాను మధుబాబుకి.

అలాగే అని పక్కదుప్పటీ, దిండు గలీబు మార్చి, కాఫీ గ్లాసు పట్టుకుని వెళ్ళిపోయాడు మధుబాబు.

తర్వాత గదులు ఊడ్చేమనిషి ఎనిమిదినాలుగో నెంబరు గదికి వేసినీళ్ళివ్వమన్నాడు మధుబాబు! ఇదేక దండీ! అని అడిగింది కొంచెం తెరచివున్న తలుపులోంచి లోపలికి చూస్తూ.

"ఆ తీసుకు రా" అన్నాను.

స్నానంచేసి ఫ్యాన్ స్విచ్ వేసి కుర్చీలో కూర్చుని పేపరు చూస్తున్నాను. రాత్రి ఎనిమిది దాటింది. చపాతీలు తెచ్చి టీపాయ్‌మీద పెట్టాడు మధుబాబు. కూజాలోని నీళ్లు గాజు గ్లాసులోకి నింపి తెచ్చి పక్కన పెట్టాడు.

సార్! కాఫీ, పాలు. బోర్నవిటా! ఏమిటి కావాలి"
అడిగాడు.

బోర్నవీటా పట్టుకురా" అన్నాను.

మళ్ళీ బోర్నవిటా తెచ్చి యిచ్చి వెళ్ళిపోయాడు మధు బాబు.

రెండు రోజులున్నాను హోటల్లో. కాని మధుబాబు వుద్యోగం సంగతి ప్రస్తావించలేదు. మళ్ళీవారం ఆ ఊరు వెళ్ళి నప్పుడు నేనే అడిగాను. నీకు ఎక్కడన్నా వుద్యోగం దొరకక్క పోతుందా? వుద్యోగ ప్రసక్తి ఎత్తడం మానేశావే అని.

నవ్వి, "నాబోటివాడికి వుద్యోగం యింత తేలిగ్గా దొరుకుతుందా! సార్! మీకు అవకాశముంటే మీరే చెబు తారు. ఎవరిమీదన్నా వత్తిడి తేవటం, పదిసార్లు అడిగి వేధిం చటం నాకు ఇష్టంకాదు. నేను వుద్యోగమని మిమ్మల్ని ప్రెస్ చేస్తుంటే మీరే హోటల్ కి రావటానికి భయపడతారు" అని పెదవులు కదిలీ కదలనట్టు నవ్వాడు మధుబాబు.

మా ఆఫీసు పేరు చెప్పి. "ఫలానారోజు పేపర్లో ప్రక టన పడింది చూడు. ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజ్ ద్వారా నా పేరు వచ్చేలా చూడు. ఇంటర్వ్యూకు రా. తర్వాత నేను ప్రయత్నిస్తాను" అని చెప్పాను.

"ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజా! అని ఆశ్చర్యంగా నవ్వి.

ప్రయత్నిస్తాలెండి" అన్నాడు.

కాని మధుబాబు పేరు నాకు రాలేదు నాకు తెలుసు. అది చాల పెద్ద తతంగమని మధుబాబు కొంచెం చిక్కినట్ల

బడ్డాటు కనిపించాడు. నా పెకే మీద పక్క వస్తున్న అతని వైపు చూస్తూ.

"ఏం అలా వున్నావ్! ఆరోగ్యం బాగాలేదా!" అడిగాను.

"బాగానే వున్నానండి" అని నవ్వబోయాడు.

"ఇంటర్వ్యూకి రాలేదు నువ్వు ప్రయత్నించలేదా? ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలో మీ ఫాదర్‌ని చెప్పమనక పోయావా? అన్నాను.

మా ఫాదర్ ఇల్లువదలి రెండు నెలలయింది. అమ్మ మంచం పట్టింది" అన్నాడు మధుబాబు జాలిగా చూశానతని వైపు.

"అరే పాపం పోని మరేమన్నా రెండొందలు జీతం వచ్చే వుద్యోగమన్నా చూస్తానుండు" అన్నాను, అతనివైపు సానుభూతిగ చూస్తూ.

ఇదివరకటి సత్యం అయితే సిగరెట్ పెట్టి తెచ్చి తిరిగి చిల్లర ఇచ్చేవాడు కాదు. నేను అడిగేవాణ్ణి కాదు. మొట్ట మొదటి సారి అతను సిగరెట్టుపెట్టి తెచ్చి చిల్లర ఇవ్వబోతే ఉంచు అన్నాను. అది మొదలు అతను ఇవ్వడం మానేశాడు. నేను రూమ్ ఖాళీచెసి వెళ్ళిపోయేటప్పుడు ఇచ్చిన డబ్బులు వద్దనకుండా తీసుకునేవాడు. ఒకవేళ తొందరలో నేను ఇవ్వటం మరిచిపోతే ఇవ్వాళ సినిమా చూడాలనుకుంటున్నాను సార్! అనో మరో మాట అనో లౌక్యంగా గుర్తుచేసేవాడు.

కాని మధుబాబు డబ్బులువుంచవోయ్ అంటే వద్దండీ అని టేబిలుమీద ఉంచి మరి నిల్చోకుండా వెళ్ళిపోయాడు.

వెళ్ళిపోయే రోజు రూపాయి అర్థా యివ్వబోతే సిగ్గుపడిపోయి అలా యిటుపైన ఇవ్వకండి సార్! మీరు డబ్బివ్వబోతుంటే మా నాన్న ఆఫీసర్‌గా పనివాళ్ళ చేతుల్లో డబ్బు ఉంచటం గుర్తు వస్తుంది అన్నాడు. నేను మధుబాబు పనిలోకి వచ్చిన తర్వాత రెండవసారి హోటల్‌కి వచ్చినప్పుడు.

"థ్యాంక్యూసర్!" అని బరువుగా నిట్టూర్చాడు మధుబాబు.

మరురోజు నాకు వళ్లు తెలియని జ్వరం వచ్చింది. ఏవో టాబిలెట్సు కొని తెచ్చి యిచ్చి,

డాక్టరు దగ్గరకు వెళదామా సార్" అని అడిగాడు.

"వద్దులే తగ్గిపోతుంది. ఇంటికి వెళ్ళిపోతాను" అన్నాను.

అబ్బా అమ్మా అని నేను బాధపడుతుంటే "తల నొప్పా సార్!" అని తలపట్టబోయాడు. వద్దని వారించాను.

"ఫర్వాలేదు, మా ఫాదరు లాటివారు" అని దిగువున కెళ్ళి ఎవర్నో అడిగి తెచ్చి అమృతాంజనం వ్రాసి తలపట్టాడు.

కొంచెం సేపటికి నాకు నిద్రపట్టింది. మధుబాబు ఎప్పుడు నా గదిలోంచి వెళ్ళిపోయాడో నాకు తెలియదు. తెల్లవారి ఐదుగంటలకి తెలివొచ్చింది.

మరో అరగంటలో బస్సుంది. ఆదరా బాదరా బట్టలు బేగ్‌లో కూరి రూమ్ తాళం, విబూదిరేఖలు ముఖాన్ని అద్దుకొని, కుర్చీలో కూర్చున్న అయ్యర్ కిచ్చి, అతని జ్వరం తగ్గిందా అనే ప్రశ్నకు పొడిగా జవాబిచ్చి రోడ్డుమీదపడ్డాను,

హోటల్‌కి వస్తూ మధుబాబు ఎదురైె నమస్కరిం

చాడు. వెళ్ళిపోతున్నారా సార్! అని నా చేతిలో బేగు అందు కొని రిక్షా పిల్చాడు.

రిక్షాలో కూర్చుంటూ పర్సు జేబులోంచి తియ్యబోయి మళ్ళీ మానేశాను.

*   *   *   *

నాకు తెలిసిన ఒక పెద్ద కాంట్రాక్టరుతో మాట్లాడి మధు బాబుని మేస్త్రీగా. రెండు వందల రూపాయల జీతం ఇస్తూ వేసుకోవటానికి వొప్పించా నతన్ని.

కాని మళ్ళీ నాకు ఆ వూరు వెళ్ళటానికి వదిహేను రోజులవరకూ పడలేదు. మామూలుగా నన్ను చూస్తూ అయ్యరు చిరునవ్వుతో విష్ చేసి "సత్యం" అని పిల్చాడు బోయ్‌ని.

'మధుబాబు?...' అన్నాను అయ్యరు వైపు చూస్తూ.

"దొంగ రాస్కెల్...ఉద్యోగంలోంచి పొమ్మన్నాను. ఈ రోజుల్లో అందరినీ నమ్మకూడదు సార్" అన్నాడు.

సత్యం నా బేగు పట్టుకొని ముందుకు నడుస్తూ వుంటే, 'మధుబాబు దొంగవాడా?' ఏం చేశాడో తెలుసుకోవాలనే ఆత్రుతతో అతన్ని అనుసరించాను.

సత్యం పక్కమీద దుప్పటి తీస్తుంటే అడిగాను, మధు బాబుని ఎందుకు ఉద్యోగంలోంచి తీసేశారని?

దొంగోడు కొడుకు దొంగోడు కాక మరేమవుతాడు. బాబు? ఆళ్ళనాన్న లంచాలు తినేవాడని, ఇలాటి వెధవపనులు చేసేవాడనే ఉద్యోగం పీకేశారు. పోనీ కుర్రాడు మంచోడిలా

కనిపిస్తున్నాడని మా మానేజరు నన్ను హోటల్లోకి మార్చి నా పని మధుబాబుకి వేశారండి.

ఇంతకీ ఏం చేశాడండి?" అతని మాట పూర్తికాకుండ విసుగ్గా ప్రశ్నించాను.

"దుప్పటి ఇంటికి పట్టుకుపోయాడండి. సరిగ్గా పదిహేను రోజులక్రిందటండీ. మేనేజరుగారు కొత్తవి నీలం గళ్ళవి ఇరవై దుప్పట్లు హైకోర్టు ఫాక్టరీ నుంచి తెప్పించారండి."

"అందులో ఒక దుప్పటి తక్కువొచ్చిందండీ. లెక్క చూస్తే ఈ మేడమీద గదులన్నీ, మధుబాబే గదండీ సప్లయి చేస్త. మరెవరు తీస్తారు" అన్నాడు సత్యం.

"ఏమో ఆనాటి కుర్రాడిలా కనిపించడు" అన్నాను.

"ఆడు మా గొప్ప డాకండి. స్టేషన్‌లో పెట్టించి చితగ్గొట్టినా చెప్పలేదండి దుప్పటి పట్టుకు పోయాడని" అన్నాడు సత్యం.

"స్టేషన్లో పెట్టి కొట్టించారా!" అడిగాను సహించలేనట్లు.

"ఆఁ మరేటి చేస్తారండి. స్టేషన్లో వదిలాక అదే వెళ్ళిపోవటం మరి కనబడలేదండి" అన్నాడు సత్యం.

"అంటే!" యెటు వెళ్ళిపోయాడు!" కలవరంగా అడిగాను.

"ఏమోనండీ! ఆత్రుతతో చెల్లెలు వచ్చిందండి హోటలుకి మా అన్నయ్యేడని అడగటానికి. దొంగ ఎదవ యింటి కెళ్ళలేదు. ఎటో ఉడాయించాడు" అన్నాడు సత్యం.

నా మనస్సంతా కరాబయ్యింది. ఎంత ఆలోచించిన మధుబాబు ఇలాంటి పనిచేసి ఉంటాడని సరిపెట్టుకోలేక పోయాను.

* * *

ఇంటికి వచ్చేసరికి మా ఆవిడ చాకలితో ఘర్షణ పడుతూంది. వాడు "నా కొడుకుని చితకతన్నాడండి. దుప్పటి రేవులో పారేసినందుకు, ఆడు పౌరుష మొచ్చి పారిపోయాడు. ఇంట్లోంచి, కావాలంటే ఖరీదుంచుకోండి" అన్నాడు.

మా ఆవిడ నా వెనుకేవచ్చి "ఏమండీ ఆ నీలంగళ్ళ దుప్పటి ఎంతకు కొన్నారు" అని అడిగింది.

తెల్లబోతూ, నీలంగళ్ళ దుప్పటా?" అన్నాను.

"ఔనండీ! మీరు క్రితంసారి క్యాంపునుంచి వచ్చేటప్పుడు తెచ్చారుకదూ? కాస్త మాసినట్లనిపిస్తే ఏడికొడుక్కి రేవుకి వేశాను. చూడండి పోయిందంటున్నాడు" ఫిర్యాదు చేసింది.

ఆ రోజు నేను నిస్సంగా పడుకుండిపోయాను. మా ఆవిడ బేగులోని బట్టలు తీసి సవరించింది. నేనే ఆ వ్యగ్రం మైకంలో నీలంగళ్ళ దుప్పటి సంచిలో కూరి ఉంటానా? నా మతిపోతూంది.

"అదేమిటిలా తెల్లబోతారు? చెప్పండి తొందరగా! ఆ దుప్పటి యెంతకు కొన్నారు?" అడిగింది మా ఆవిడ.

ఎంతకికొన్నానని చెబుతాను? ఆ దుప్పటికథ చెప్పాలా? వద్దా? నా ఆలోచన తెగకముందే,

"గుర్తు తెచ్చుకోండి. నీలం గళ్ళది దళసరి దుప్పటి ఎంతకి కొన్నారు!" మా ఆవిడ మళ్ళీ ప్రశ్న.

"పోనిద్దూ! ఏదో పొరపాటున పారేసి ఉంటాడు. వాడి కొడుకింట్లోంచి పారిపోయాడని వాడు అఘోరిస్తూంటే, బొత్తిగా మనసులేనిదానిలా దుప్పటి ఖరీదంటావు" కసురుకున్నాను.

మా ఆవిడ గడుసుది. అప్పుడు నా మూడ్ బాగో లేదని గ్రహించింది. రసీదు ఎక్కడ పెట్టారట. చూసి చెబుతాను మడేలు. అమ్మా కష్టం, చాలవని అడిగి అర్ధ రూపాయి తీసుకుంటే ఫర్వాలేదు. కాని ఇలా బట్టలు పోయాయంటే యెలా?" అంది అవతలికెళ్ళి. 'అలా అనకండమ్మా! కూటికి చిన్నోళ్ళంగాని గుణానికి కాదమ్మా! నా కొడుక్కి డొక్క ఒల్చిచూసినా దొంగబుద్ధి లేదు. దుప్పటి దాని అమ్మ సిగగోయ్యా! అని ఆ దుప్పటిని, ఆ దుప్పటి అపహరించినవాడినీ, వాడి పరిభాషలో నాలుగు తిట్టి, మావుగాబట్టి మీరు యేశేరు మేము పారేశాం అని వప్పుకున్నాం. మరో నాటి వోళ్ళయితే అస్సలు నాకు రేవులో యెయ్యలేదు అని దబాయిస్తారు' అంటూ వెళ్ళిపోయాడు.

పిల్లలంతా స్కూలికి పోయాక నేను మా ఆవిడా

మాత్రమే ఇంటో ఉన్నప్పుడు "కాంతం నేనస్సలు దుప్పటి కొన్నట్టు లేదే! నీలంగళ్ళ దుప్పటి బాబుగారు తెచ్చినది అంటావేమిటి?" అడిగాను.

"బాగుంది, జ్వరం గాభరాలో మరచిపోయారేమో, కొన్నట్టు గుర్తులేదేమో! మీ బేగ్ లోంచి తీశానుగా కొత్త దుప్పటి" అంది కాంతం నవ్వుతూ.